RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, ఆగస్టు 25, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 117 | పేజీలు: 8 | వెల : రూ.1



**పుతిన్‌తో జైశంకర్ భేటీ.. ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత**



## రేవంత్, భట్టి అత్యవసర భేటీ

**తాజా రాజకీయ పరిణామాలు, కొండా సురేఖ వ్యాఖ్యలపై చర్చ**

**ప్రభుత్వ తదుపరి చర్యలు, పార్టీ వ్యూహంపై సమాలోచనలు**

హైదరాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం అత్యవసరంగా సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. కొన్ని రోజులుగా వివాదాస్పద అంశాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో వాటి ప్రభావంపైనా సీఎం, డిప్యూటీ సీఎం సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కొండా సురేఖ వ్యవహారంలో ప్రభుత్వం, పార్టీ పరంగా తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి ఎలా ముగింపు పలకాలి? పార్టీ ప్రతిష్ఠకు ఎలాంటి నష్టం కలగకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా రాష్ట్రంలో పాలనాపరమైన అంశాలు, వివిధ శాఖల పనితీరు, పెండింగ్‌లో ఉన్న కీలక నిర్ణయాలపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపైనా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అత్యవసర భేటీకి ప్రాధాన్యం ఏర్పడటంతో కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సమావేశం అనంతరం ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోంది: సీఎం రేవంత్

**అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై అభ్యంతరం.. "పర్యటనను అడ్డుకోవచ్చు.. లక్ష్యాన్ని అడ్డుకోలేరు"**

హైదరాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే):లి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తన అమెరికా పర్యటనకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అనుమతి నిరాకరించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి పెట్టుబడులు, విద్య, క్రీడల రంగాల్లో అవకాశాలను తీసుకురావాలనే ఉద్దేశంతో విదేశీ పర్యటనకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల కలయికతోనే కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతుందని, ఇది భారత ప్రజాస్వామ్య స్ఫూర్తి అని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణతో పనిచేస్తోందని చెప్పారు. విదేశీ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను విదేశాంగ మంత్రిత్వ శాఖకు ముందుగానే అందించామని తెలిపారు. ఇంగ్లాండ్ పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి నిరాకరించడంపై ఆయన ప్రశ్నించారు. తన పర్యటనను తిరస్కరించడంతో పాటు బీజేపీ నాయకులు రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేశారని విమర్శించారు. అధికారిక పర్యటనపై తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదన్నారు.

**రాజకీయ కారణాలు ఏమిటో ప్రధాని చెప్పాలి**

అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడానికి రాజకీయ కారణాలు ఉన్నాయని కేంద్రం పేర్కొన్నట్లయితే, ఆ కారణాలు ఏమిటో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు వివరించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆగస్టు 17 నుంచి 28 వరకు

(మిగతా 2వ పేజీలో)





**విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు**



**అగ్రరాజ్యంలో మరో విషాదం హైదరాబాద్ యువకుడిని బలిగొన్న ఉద్యోగ వేట**

# 22ఏపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

**98 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి.. ఫాస్ట్‌ట్రాక్‌లో సమస్యల పరిష్కారం**

**తప్పు జరిగితే సరిదిద్దుతాం.. అక్రమమైతే చర్యలు: మంత్రి పొంగులేటి**

**నకిలీ జీఓలు, బోగస్ మెమోలు, ఫేక్ సర్టిఫికెట్లతో భూదందాలు**




హైదరాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల విషయంలో లక్షలాది ఎకరాలను కొత్తగా నిషేధిత జాబితాలో చేర్చారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 22ఏకు సంబంధించిన ప్రతి అంశాన్ని రికార్డులతో ప్రజల ముందు ఉంచుతున్నామని తెలిపారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ 7 నాటికి ఉన్న పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి, వివిధ కేటగిరీల్లో ఎంత భూమి నిషేధిత జాబితాలో ఉందనే పూర్తి వివరాలను వెల్లడించారు. 22ఏ పేరుతో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటివరకు 22ఏకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 98 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నిజమైన సమస్యలను 24 గంటల్లో, అవసరమైన సందర్భాల్లో గరిష్ఠంగా 36 గంటల్లో పరిష్కరించేలా ఫాస్ట్‌ట్రాక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యం**

ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులు లేదా రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు మళ్లించకుండా కాపాడటమే 22ఏ నిషేధిత జాబితా ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. ఎంత భూమి 22ఏలో ఉంది? ఎందుకు చేర్చారు? ఎవరి భూమి? ఏ కారణంతో నిషేధిత జాబితాలో పెట్టారు? అనే వివరాలను రికార్డులతో వెల్లడిస్తున్నామని అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని రెండు రెవెన్యూ గ్రామాల్లో 122 ఎకరాలు, మరోచోట 400కు పైగా ఎకరాలు కలిపి సుమారు 522 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారాలను మంత్రి ఉదాహరణగా ప్రస్తావించారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా మార్చే ప్రయత్నాలు జరిగితే వాటిని నిషేధిత జాబితాలో చేర్చడం తప్పా? అని ప్రశ్నించారు.

**నకిలీ పత్రాలతో భూదందాలు**

ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు నకిలీ జీఓలు, మెమోలు, అధికారుల సంతకాలతో బోగస్ పత్రాలు సృష్టిస్తున్న వ్యవహారాలను గుర్తించామని మంత్రి తెలిపారు. మేడ్చల్ జిల్లాలో కలెక్టర్ సంతకం చేసినట్లు చూపిస్తూ నకిలీ మెమోను, మరోచోట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరుతో బోగస్ సర్టిఫికెట్‌ను సృష్టించి రిజిస్ట్రేషన్ కోరిన ఘటనలను గుర్తించామని చెప్పారు. ఇలాంటి వ్యవహారాల్లో సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపిస్తూ అక్రమాలకు పాల్పడితే సహించబోమని స్పష్టం చేశారు.

**జూబ్లీహిల్స్ భూములపై వివరణ**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సర్వే నంబర్ 403కు సంబంధించి సుమారు 1,280 ఎకరాల విస్తీర్ణం ఉండగా, అందులో కేవలం రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని మంత్రి తెలిపారు. గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు రికార్డులు అప్‌లోడ్ చేసే సమయంలో మొత్తం సర్వే నంబర్ పేర్కొనడంతో ముఖ్యమంత్రి నివాసంతో పాటు తన నివాసం కూడా పీఓబీలో చేరినట్లు గుర్తించి వెంటనే సరిచేశామని వివరించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో సర్వే నంబర్ 172 ప్రభుత్వ భూమి, 173 ప్రైవేట్ భూమి అని పేర్కొంటూ, 173 పేరుతో అనుమతులు తీసుకుని 172లో నిర్మాణాలు చేపట్టిన ఉదాహరణను మంత్రి వివరించారు. ప్రభుత్వ భూమిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

**యూఎల్‌సీపై త్వరలో విధాన నిర్ణయం**

రాష్ట్రంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ)కు సంబంధించి త్వరలో విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పొంగులేటి తెలిపారు. యూఎల్‌సీ క్లియరెన్స్‌కు సంబంధించిన జీఓలు, ఉత్తర్వులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. యూఎల్‌సీ క్లియర్ చేసుకున్న భూముల విషయంలో అవసరమైన పత్రాలు సమర్పిస్తే ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. అయితే యూఎల్‌సీ క్లియరెన్స్ లేకుండానే ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపించడం సరికాదన్నారు. CS-7, CS-14 భూ వ్యవహారంపై ప్రధాన ప్రతిపక్షం కోరితే సిట్ దర్యాప్తునకు ఆదేశిస్తామని మంత్రి ప్రకటించారు.

**1,162 ఫిర్యాదులు**

22ఏ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్‌కు

(మిగతా 2వ పేజీలో)




## హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**నాన్-జీఎం పాప్‌కార్న్ విత్తనాల ఆవిష్కరణ**

**రైతులకు విలువ జోడించి అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతే లక్ష్యం**

ఏలూరు, ఆగస్టు 24 (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరులో పర్యటించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి గార్మె పాప్‌కార్న్ సంస్థకు చెందిన నాన్-జీఎం పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలను ఆవిష్కరించారు. అనంతరం పాప్‌కార్న్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని, తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. రైతులపై ఉన్న అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చిన ఉపరాష్ట్రపతి నాన్-జీఎం మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. గార్మె పాప్‌కార్న్ సంస్థ భారతదేశంలోనే రైతులతో కలిసి జన్యుమార్పిడి చేయని విత్తనాలను ఉత్పత్తి చేస్తోందని తెలిపారు. నూజివీడు ప్రాంతంలో పండే పాప్‌కార్న్ మొక్కజొన్న దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతోందన్నారు. గార్మె పాప్‌కార్న్ సంస్థ దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ఉత్పత్తి సంస్థగా ఎదిగిందని అభినందించారు.

**40 వేల ఎకరాల్లో సాగు**

ప్రస్తుతం 17,500 మంది రైతులు సుమారు 40 వేల ఎకరాల్లో నాన్-జీఎం హైబ్రిడ్ మొక్కజొన్నను సాగు చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. నూజివీడు సమీపంలోని ముసునూరులో దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. దేశవ్యాప్తంగా పాప్‌కార్న్ ఉత్పత్తిలో గార్మె సంస్థకు 70 శాతం వాటా ఉందని పేర్కొన్నారు. యాంత్రీకరణ, విత్తనాల సరఫరా, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు వరకు మొత్తం వ్యవస్థను సమన్వయంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు విదేశాల నుంచి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

మంగళవారం, ఆగస్టు 25, 2026

# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోంది: సీఎం రేవంత్



అమెరికా, కెనడా పర్యటనకు గుజరాత్ ముఖ్యమంత్రికి అనుమతి ఇచ్చారని, 'వైబ్రెంట్ గుజరాత్' పేరుతో పెట్టుబడుల కోసం విదేశీ పర్యటనకు అవకాశం కల్పించారని ఆయన పేర్కొన్నారు. అదే తరహాలో 'తెలంగాణ రైజింగ్ 2047'లో భాగంగా అమెరికాలో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

### తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయం

తనకు వ్యక్తిగతంగా జరిగిన అవమానంగా కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయంగా దీనిని చూడాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను అడ్డుకోవడం రాష్ట్ర అభివృద్ధిని వ్యతిరేకించడమేనని వ్యాఖ్యానించారు. కేంద్రం వైఖరిలో తెలంగాణపై వివక్ష కనిపిస్తోందని ఆరోపించారు. గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందనే కారణంతోనే తన పర్యటనను అడ్డుకున్నారని విమర్శించారు. ఇది రాజకీయ వివక్షతో పాటు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే చర్యగా ఆయన అభివర్ణించారు.

### విద్య, క్రీడల్లో పెట్టుబడులే లక్ష్యం

విదేశీ చదువులు, క్రీడా అవకాశాలను తెలంగాణకు తీసుకురావడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించడమే తమ పర్యటన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విదేశాల్లో విద్యాభ్యాసం సులభంగా అందుబాటులో ఉండదని, విదేశీ విద్యా అవకాశాలను రాష్ట్రానికి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇంగ్లాండ్‌లో చదువుకుని దేశానికి దార్శనికులుగా మారారని ఆయన గుర్తుచేశారు.

### ఎంపీలు పార్లమెంటులో ప్రస్తావిస్తారు

కేంద్రం వైఖరిని తమ ఎంపీలు పార్లమెంటులో ప్రస్తావిస్తారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని, రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవహారాన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. "నా పర్యటనను అడ్డుకోవచ్చు.. నా లక్ష్యాన్ని చేరుకోకుండా అడ్డుకోలేరు" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### డిసెంబర్‌లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

'ఇన్వెస్ట్ తెలంగాణ' ఆధ్వర్యంలో డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహించనున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్య, క్రీడలు, పెట్టుబడుల రంగాల్లో భారీ అవకాశాలను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన విదేశీ పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలన్నీ అధికారికంగానే ఉంటాయని, భారత రాయబార కార్యాలయాల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పర్యటనకు సంబంధించిన అన్ని వివరాలను విదేశాంగ శాఖకు సమర్పించామని, ఇది రహస్యంగా జరిగే వ్యవహారం కాదని స్పష్టం చేశారు.తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందన్న ఆరోపణలు సీఎం రేవంత్‌రెడ్డి చేయగా, ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నుంచి వచ్చే స్పందనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు



తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్-5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.

# ఏడాది తర్వాత ఎస్ఎల్‌బీసీ పనుల్లో కదలిక.. అత్యంత ప్రమాదకర దశ పూర్తి

**సొరంగంలో అతిపెద్ద అడ్డంకిని దాటేసిన వైనం**

**గతేడాది 8 మంది మృతిచెందిన ప్రమాదకర షీర్ జోన్‌ను దాటిన పనులు**

**టీబీఎంకు బదులు డ్రిల్ అండ్ బ్లాస్ట్ పద్ధతితో తవ్వకాలు**

**ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతాయని అధికారుల ధీమా**



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. గతేడాది ఎనిమిది మంది కార్మికుల మృతికి కారణమైన అత్యంత ప్రమాదకరమైన షీర్ జోన్‌ను ఇంజినీర్లు విజయవంతంగా అధిగమించారు. దీంతో ఏడాదికి పైగా నిలిచిపోయిన పనులు ఇకపై వేగంగా ముందుకు సాగుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నల్లమల కొండల్లోని బలహీనమైన రాతి పొరలతో కూడిన ఈ షీర్ జోన్‌లోనే 2025 ఫిబ్రవరిలో సొరంగం కూలి టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) కూడా శిథిలాల కింద చిక్కుకుపోయింది. అప్పటి నుంచి పనులు నిలిచిపోయాయి. ఈ సవాలును అధిగమించేందుకు నిపుణులు అసలు మార్గాన్ని పక్కనపెట్టి, దానికి ఎడమవైపుగా కొత్త అలైన్‌మెంట్‌లో పనులు ప్రారంభించారు. టీబీఎంకు బదులుగా సురక్షితమైన డ్రిల్ అండ్ బ్లాస్ట్ పద్ధతిని ఎంచుకున్నారు. దీంతో ప్రమాదకర షీర్ జోన్ వెడల్పు 50 మీటర్ల నుంచి 10-14 మీటర్లకు తగ్గింది. ఈ చిన్న భాగాన్ని దాటేందుకు సుమారు నెల రోజుల పాటు నిపుణులు అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. షీర్ జోన్‌లోకి ప్రవేశించే ముందు రాతి పొరల్లోకి స్టీల్ పైపులు పంపి గ్రౌటింగ్ చేసి పైకప్పు, గోడలను బలోపేతం చేశారు. చిన్న చిన్న భాగాలుగా పేలుళ్లు జరుపుతూ, వెంటనే రాక్ బోల్టులు, స్టీల్ గిర్డర్లతో పటిష్ఠం చేస్తూ ముందుకు సాగారు. కొత్త మార్గంలో ఇప్పటివరకు దాదాపు 150 మీటర్ల తవ్వకం పూర్తయింది. "ప్రమాదకరమైన షీర్ జోన్‌ను దాటిన తర్వాత మాలో నమ్మకం పెరిగింది. ఇక నుంచి పనులు వేగంగా సాగుతాయి" అని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన టన్నెలింగ్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా తెలిపారు. జైప్రకాష్ అసోసియేట్స్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్ సతి మాట్లాడుతూ, "గతంలో భయం, ఆందోళన ఉండేవి. ఇప్పుడు ఆ భయం తొలగిపోయి పూర్తి నమ్మకం వచ్చింది" అన్నారు. ఈ కీలక అడ్డంకిని దాటడంతో, దక్షిణ తెలంగాణలోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పనులు ఇక వేగవంతం అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ కొత్త మార్గాన్ని పాత అలైన్‌మెంట్‌కు అనుసంధానించి పనులు కొనసాగిస్తారు.

# పుతిన్‌తో జైశంకర్ భేటీ.. ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత



భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్-రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్-రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు. గతేడాది స్వల్పంగా తగ్గిన ద్వైపాక్షిక వాణిజ్యం, ఈ ఏడాది తిరిగి వృద్ధి పథంలోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే ఇది సాధ్యమైందని పుతిన్ పేర్కొన్నారు. తన తరపున ప్రధాని మోదీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని జైశంకర్‌ను కోరారు. త్వరలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పుతిన్ వెల్లడించారు. ఈ భేటీలో ఇంధన రంగం, భారత రైతులకు ఎరువుల సరఫరా, అణుశక్తితో పాటు హై-టెక్ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ప్రధానంగా చర్చించారు.



## అగ్రరాజ్యంలో మరో విషాదం.. హైదరాబాద్ యువకుడిని బలిగొన్న ఉద్యోగ వేట

**ఉద్యోగ వేటలో ఒత్తిడితో అమెరికాలో హైదరాబాద్ వాసి మృతి**

**మాస్టర్స్ పూర్తి చేసినా జాబ్ దొరక్క డిప్రెషన్‌కు గురైన సాయి ప్రదీప్**

**మృతదేహం తరలింపునకు ఫండ్‌రైజర్ ప్రారంభించిన కుటుంబ సభ్యులు**

**పెరుగుతున్న మరణాలపై ప్రవాస తెలుగు సంఘాల ఆందోళన**

అమెరికాలో ఉన్నత భవిష్యత్తు కోసం వెళ్లిన మరో తెలుగు యువకుడి జీవితం అర్ధాంతరంగా ముగిసింది. ఉన్నత చదువులు పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ముస్తి సాయి ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని ఆయన సోదరుడు సాయి ప్రణీత్ తెలిపారు. ఉద్యోగ అన్వేషణలో ఎదురైన తీవ్ర ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులే అతని ఆత్మహత్యకు కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. టెక్సాస్ రాష్ట్రంలోని శాన్ అంటోనియోలో నివసిస్తున్న సాయి ప్రదీప్ అందర్సన్ యూనివర్సిటీ ఆఫ్ బిజినెస్ నుంచి మాస్టర్స్ పట్టా పొందాడు. సప్లై చైన్ అనలిస్ట్‌గా ఆయనకు ఐదేళ్ల అనుభవం కూడా ఉంది. అయినప్పటికీ, చాలా కాలంగా ఉద్యోగం కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. అమెరికా జాబ్ మార్కెట్‌లో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి, డిప్రెషన్‌కు గురైనట్లు సమాచారం.  ఈ విషాద వార్త తెలియడంతో తెలంగాణలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. సాయి ప్రదీప్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి, అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబం ఒక ఫండ్‌రైజర్ ప్రారంభించింది. ఇటీవల కాలంలో అమెరికాలో ఉద్యోగ, వీసా సమస్యల కారణంగా తెలుగు విద్యార్థులు, యువకులు మరణిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అగ్రరాజ్యంలో నెలకొన్న పరిస్థితులు యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ప్రవాస తెలుగు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

## 22ఏపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

ఇప్పటివరకు 1,162 కాల్స్ వచ్చాయని మంత్రి తెలిపారు. రిపీటెడ్, ఓవర్‌ల్యాప్ కాల్స్ తొలగించిన తర్వాత 980 ప్రత్యేక ఫిర్యాదులు ఉన్నాయని చెప్పారు. వీటిలో 547 వ్యవసాయ భూములకు, 433 వ్యవసాయేతర భూములకు సంబంధించినవని వివరించారు. రంగారెడ్డి నుంచి 258, మేడ్చల్ నుంచి 149, సంగారెడ్డి నుంచి 82, కామారెడ్డి నుంచి 44, యాదాద్రి భువనగిరి నుంచి 40, సిద్దిపేట నుంచి 35 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

### రిజిస్ట్రేషన్ ఫీజు తిరిగి చెల్లింపు

ఇప్పటికే రిలాక్సేషన్ పొందిన 22ఏ కేసుల్లో సుమారు 98 శాతం స్లాట్లకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. 300కు పైగా స్లాట్లలో దేవాదాయ, భూదాన్ తదితర కారణాలతో రిజిస్ట్రేషన్ సాధ్యం కాని 12--13 కేసులను మాత్రమే తిరస్కరించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోయిన వారికి వారాంతంలోపు ఆ మొత్తాన్ని వారి ఖాతాల్లో తిరిగి జమ చేస్తామని ప్రకటించారు. "ప్రజలను భయపెట్టడం మా ప్రభుత్వ విధానం కాదు.. వారికి భరోసా కల్పించడం మా బాధ్యత. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు న్యాయబద్ధమైన ప్రైవేట్ ఆస్తులకు రక్షణ కల్పించడం కూడా అంతే ముఖ్యం. ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తాం.. ప్రతి రికార్డును ధృవీకరిస్తాం.. తప్పు జరిగితే సరిదిద్దుతాం.. అక్రమం జరిగితే చర్యలు తీసుకుంటాం" అని పొంగులేటి స్పష్టం చేశారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

దిగుమతి చేసుకున్న పాప్‌కార్న్ ఉత్పత్తులకు బదులుగా దేశీయంగా ఉత్పత్తి పెంచి, ఈ సంపదను దేశంలోనే నిలుపుకోవాలని అన్నారు.

### గ్లోబల్ మార్కెట్‌పై దృష్టి

ఆంధ్రప్రదేశ్ నుంచి పాప్‌కార్న్‌తో పాటు పసుపు, మొక్కజొన్న, మిరప, ఆక్వా తదితర వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలని చంద్రబాబు అన్నారు. ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి, ప్రత్యేక బ్రాండ్‌తో ప్రపంచ మార్కెట్లకు తీసుకెళ్తే రైతులకు మరింత ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ వంటి స్థానిక ఉత్పత్తులను రైల్వే స్టేషన్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొండవీటి కొయ్య బొమ్మలు వంటి స్వదేశీ ఉత్పత్తులకు కూడా అంతర్జాతీయ మార్కెట్ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు ఫుడ్ ప్రాసెసింగ్ వైపు కూడా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, పార్థసారథి, అచ్చెన్నాయుడు, గార్మె పాప్‌కార్న్ ఎండీ ఎస్‌బీపీ పట్టాభిరామారావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# 48 ఏళ్ల తర్వాత కలిసిన దుండిగల్ పాఠశాల పూర్వ విద్యార్థులు




కుత్బుల్లాపూర్, ఆగష్టు 24(వాయిస్ టుడే): 1977-78 బ్యాచ్కు చెందిన దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో, మేడ్చల్ జిల్లా చదువుకున్నటువంటి విద్యార్థులము, సూరారం లో ఉన్న నార్త్ సిటీ హైస్కూల్లో,48 , 49ఏళ్ల తర్వాత, కలుసుకోవడం ఆనందదాయకం, మా క్లాసులో 22 మంది విద్యార్థులు ఉండేది అందులో ఐ దు గురు స్నేహితులు స్వర్గస్తులైనారు,,కిషన్ రావు, చక్రధర్, మైమూత్, కృష్ణ, బలరాం, వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది, ఈ యొక్క సమావేశానికి 11 మంది విద్యార్థులను హాజరై అప్పుడు ఇద్దరే టెన్త్ క్లాస్ పాస్ అవ్వడం జరిగింది వారిలో ఒకరు శ్రీనివాస్, ప్రభుత్వ ఉద్యోగం న్ ఎఫ్ సి లో,ఒకరు డాక్టర్ మోహన్, (ఎం బి బి ఎస్ ) ప్రభుత్వ డాక్టర్ గా ఒకతను కొండల్ రెడ్డి,ఆర్ అండ్ బి లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినారు ఇందులో ముఖ్యంగా మేము 10వ తరగతి ఫెయిల్ అయిన వ్యాపారం చేస్తూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ,మా యొక్క పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో సెటిల్ అవ్వడం మా అందరికీ ఆనందదాయకం ఇందులో ఒక ఐదుగురు మాత్రమే అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు, పోలీస్ సురేందర్ రెడ్డి, కుమార్ గౌడ్, పద్మారావు, రామకృష్ణారెడ్డి, మొదలగువారు, ఈ సందర్భంగా, రవీందర్ కుమారుడు, కోల శ్రీకాంత్ ( సివిల్ ఇంజనీర్,) తమ్ముడు వెంకటేష్ కుమారుడు కోలా అరవిద్ ( డ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్, )ఇక్కడికి వచ్చిన అందరికీ శాలువతో సన్మానం జరపడం, ఆనందదాయకం, అప్పటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని నవ్వుకో వడం, మునుముందు సీనియర్ సిటిజియన్ అయిన మనం ఆరు నెలలకు ఒకసారి కలుసుకోవాలని, రాని వారిని కూడా ఆరోజు వచ్చే విధంగా అందరం కృషి చేయాలని ఇటువంటి సందర్భం వేలరూపాయలు పెట్టిన దొరకదని తీర్మానించుకోవడం జరిగింది వచ్చే సమావేశం మేము చదువుకున్న పాఠశాల దుండిగల్లో, జరుపుకోవాలని తీర్మానించుకున్నాం ఎన్ని ఏళ్ల తర్వాత మొదటిసారిగా సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నాం, డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మనుమలు మనుమరాళ్లను మంచి చదువులు చదివించాలని కోరడం జరిగింది కొండల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని అన్నారు, సత్తిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో పాల్గొనాలని వ్యాపారం చేయాలని అన్నారు, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రవీందర్ , శేఖర్, కొండల్ రెడ్డి ధన్యవాదాలు తెలియపరిచారు రాజేశ్వరరావు మాట్లాడుతూ, నేను మెడికల్ షాప్ నడిపిస్తున్నాను, ఉద్యోగాల కన్నా వ్యాపారం మిన్న అన్నారు, రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మనమంతా చదువులో వెనుకబడి ఉన్న సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాం వ్యాపారపరంగా ఉద్యోగపరంగా వ్యవసాయపరంగా నిలదీప్పుకొని మన పిల్లలను ఉన్నదా చదువులు చదివించడం చాలా చాలా ఆనందదాయకం కొందరి పిల్లలు విదేశాల్లో ఉన్నారంటే , తల్లిదండ్రులు చదువు చెప్పిన గురువుల యొక్క ఆశీర్వాదం అని మనం గ్రహించాలిఅని, నేను ఇప్పటికీ మా అమ్మ నాన్నవద్దనే ఉన్నానని,చెప్పడం జరిగింది.




## యూపీ బీహార్ సోదరులు నిర్వహించే కావడి యాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 24(వాయిస్ టుడే): యూపీ బీహార్ లు శ్రావణమాసం, మహాశివరాత్రి సందర్భాలలో ప్రత్యేకంగా నిర్వహించే కావడి యాత్ర సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగు బస్తి నుండి హెచ్ఎంటి శివాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై కావడి ని మోసి బిహారీ భక్తులకు శ్రావణమాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పవిత్ర శ్రావణమాసంలో బిహారీలు పవిత్ర గంగాజలంతో శివునికి అభిషేకం చేయడం ద్వారా వారి మొక్కులను తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అన్ని ప్రాంతాల ప్రజలకు, అన్ని మతాల ప్రజలకు నిలయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ధర్మేందర్, మంజుల, జగదీష్ పాల్, రమేష్, రాజ్ కుమార్, సంతోష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## బర్మా చక్రపాణి ఆధ్వర్యంలో ఘనంగా మైనమ్మ తల్లి బోనాలు



దూలపల్లి: ఆగష్టు 24(వాయిస్ టుడే): బర్మా చక్రపాణి లా ఫర్మ్ ఆధ్వర్యంలో దూలపల్లిలో మైనమ్మ తల్లి బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమానికి టీపీసీసీ సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటీ చైర్మన్ డాక్టర్ పుంజాల వినయ్‌కుమార్, అడ్వకేట్ సొసైటీ అధ్యక్షులు సునీల్ భాస్కర్‌ఘాన్, ప్రముఖ వ్యాపారవేత్త డి.వి.రావు, జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు ఫాల్గుణ, అడ్వకేట్ సొసైటీ మాజీ ఇన్‌చార్జ్ ప్రెసిడెంట్ కొండూరు వినోద్‌కుమార్, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రేకులపల్లి ప్రభులింగం, టి.వి.ప్రసాద్, హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏ.జగన్, ఏజీపీ గడేకర్ల చాణుక్య తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, సామాజిక ప్రముఖులను బర్మా చక్రపాణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాంపల్లి, సిటీ సివిల్, గజ్వేల్ తదితర కోర్టుల బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు న్యాయవాదులు, సీనియర్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, మహాసభ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మైనమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బర్మా చక్రపాణి ఆకాంక్షించారు. వేడుకలు భక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి.



## కూకట్‌పల్లి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

### కమిషనర్ ఆదేశాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు.. ఎల్‌ఐజీ, కేపీహెచ్‌బీలో డెమాలిషన్ డ్రైవ్

కూకట్‌పల్లి, ఆగష్టు 24(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ ) కమిషనర్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో భాగంగా కూల్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని ఎల్‌ఐజీ 532 వద్ద సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు సోమవారం కూల్చివేత చర్యలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొని, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలపై కమిషనర్ ఆదేశాల మేరకు అవసరమైన తదుపరి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దగాపై బీఆర్ఎస్ సమరభేరి

### సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు గోషామహల్‌లో నిరసనలు

### బీఆర్ఎస్ గోషామహల్ ఇన్‌చార్జి ఆర్ వి మహేందర్ కుమార్



హైదరాబాద్, ఆగష్టు 24(వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్వీ మహేందర్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు గోషామహల్ నియోజకవర్గంలో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సోమవారం కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రాన్ని దోపిడీ చేస్తూ ప్రజా సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వినూత్న రీతిలో ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ప్రస్తుత ప్రభుత్వం అనర్హులకు లబ్ధి చేకూర్చిందని మహేందర్ కుమార్ ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రమేయంతో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ, దీనిపై సమగ్ర విచారణ జరిపించి అనర్హులకు కేటాయించిన ఇళ్లను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో అవినీతి జరుగుతోందని ఆయన ఆరోపించారు. లబ్ధిదారుల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఉద్యమకారులకు పెన్షన్ వంటి ఎన్నికల హామీల పరిస్థితి ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గంలో విస్తృతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని మహేందర్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి చేపట్టనున్న వారం రోజుల ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.






## డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి!

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 24 : లారీ డికోట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్ల లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 24-08-2026 నాడు మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో, చెంగిచెర్లకు చెందిన గ్యార హరిబాబు తన యాక్టివా స్కూటీ నంబర్ టూ08జీ5214 పై చెంగిచెర్ల మేకల మండి వైపు వెళ్తున్నాడు.అదే సమయంలో మేకల మండి వైపు నుండి వస్తున్న లారీ నంబర్ వీఎ40ణజ5959ను గల డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ, హరిబాబు ప్రయాణిస్తున్న స్కూటీని ఎదురుగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హరిబాబు రోడ్డుపై పడిపోగా, లారీ వెనుక టైర్ అతని తలపై నుండి వెళ్లడంతో తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మృతిచెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని తదుపరి చర్యల నిమిత్తం తరలించారు.మృతుడు హరిబాబు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైనా లారీ డ్రైవర్ పై దర్యాప్తు కొనసాగుతుందని సీఐ జలెందర్ రెడ్డి తెలిపారు.



## పద్మానగర్ ఫేజ్--1 నీటి సమస్య కు శాశ్వతంగా పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 22(వాయిస్ టుడే ): జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--1 కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారులను కోరారు. సోమవారం కాలనీని సందర్శించిన ఆయన, స్థానికులతో మాట్లాడి నీటి సరఫరా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ మాధవిని కలిసి సమస్యను వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావుతో పాటు స్థానిక కాలనీవాసులు ముత్యాలు, శివ నాగిరెడ్డి, మోహన్ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణు, సత్యం, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పరమశివుని సన్నిధికి భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర

కుత్బుల్లాపూర్ ఆగష్టు 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్(షాపూర్ డివిజన్) పరిధి సంజయ్ గాంధీ నగర్ లో సంగీత పాత్ర ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్(షాపూర్ నగర్)నుండి సూరారం శివాలయం వరకు నిర్వహించిన పవిత్ర కావడి యాత్ర కార్యక్రమంలో పాల్గొని పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర యాత్రలో పాల్గొని భక్తులందరికీ పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో యు.ఎన్.ఆర్ సురేష్ గౌడ్,నాగరాజు,సైదులు,రాజేష్,నవీన్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## భారత సంస్కృతి ప్రపంచంలోనే గొప్పది: గూడ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 24(వాయిస్ టుడే): భారత సంస్కృతి ప్రపంచంలోని గొప్పది కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుం నగర్లో శ్రావణమాసంలో ఉత్తర భారత దేశ యూపీ ప్రజలు జరుపుకొను కావడి యాత్రలో కాంగ్రెస్ ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ శ్రావణమాసంలో ఉత్తర భారత దేశ ప్రజలు నిర్వహించే కావడి యాత్ర చాలా గొప్ప సంస్కృతి అని భారతదేశ విభిన్న సంస్కృతులు ప్రపంచంలోనే చాలా గొప్పవని అన్నారు ఈ ర్యాలీలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఉత్తర భారతదేశ సాంప్రదాయాలతో కావడి యాత్రను మహిళలు నిర్వహించారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం 25 ఆగస్టు 2026

## అనధికార నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కఠిన చర్యలు

కూకట్‌పల్లి, ఆగస్టు 24(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కఠిన చర్యలకు ఆదేశించింది. ఈ మేరకు టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 75 చదరపు గజాల లోపు స్థలాల్లో 7 మీటర్లకు మించి ఎత్తుతో నిర్మిస్తున్న భవనాలు, అలాగే 75 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న స్థలాల్లో ఎలాంటి భవన నిర్మాణ అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. నిర్మాణం ఎంత ఎత్తులో ఉన్నా అనుమతి లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుర్తించిన నిర్మాణాలను ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ల ద్వారా కూల్చివేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల ద్వారా గుర్తించినా, అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో గుర్తించినా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కేటగిరీల్లో చేపట్టిన కూల్చివేతల సంఖ్యను సోమవారం నుంచి ప్రతిరోజూ పర్యవేక్షించనున్నట్లు సీఎంసీ వెల్లడించింది. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, అనధికార నిర్మాణాలను సత్వరమే గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.



## అడ్వకేట్ సొసైటీ డైరెక్టర్‌గా బర్మా చక్రపాణి

### స్వగ్రామం దూలపల్లిలో మైసమ్మ బోనాల వేడుకలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బర్మా చక్రపాణి అడ్వకేట్ సొసైటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బోనాల వేడుకల్లో భాగంగా ఆయన స్వగ్రామం దూలపల్లిలోని మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బర్మా చక్రపాణి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ బర్మా చక్రపాణికి శుభాకాంక్షలు తెలిపారు. ఫోరమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ దాదె వెంకట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ అడ్వకేట్ కొండూరి వినోద్‌కుమార్, జిల్లా నాయకులు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొని బర్మా చక్రపాణికి అభినందనలు తెలిపారు.



## హబ్సిగూడ డివిజన్ బీజేపీ ఎండోమెంట్ సెల్‌లో నూతన నియామకాలు

ఉప్పల్, ఆగస్టు 24: భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ ఎండోమెంట్ సెల్ (ధార్మిక విభాగం)లో నూతన నియామకాలు చేపట్టారు. హబ్సిగూడ డివిజన్‌కు చెందిన టి. రాఘవేందర్ రెడ్డి, ఆర్. బుచ్చి రెడ్డి, విద్యాసాగర్ రెడ్డిలను సామాజిక వర్గాల ప్రతినిధులుగా నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా కన్వీనర్ చంద్రమౌళి, కో–కన్వీనర్ వల్లి నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సహకారంతో హబ్సిగూడ డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు.



## తైక్వాండో సీనియర్స్ విభాగంలో సూర్యప్రకాశ్‌కు స్వర్ణం

హైదరాబాద్, ఆగస్టు 24: లాల్‌దర్వాజా బాలాగంజ్‌కు చెందిన డాక్టర్ ఎస్. సూర్యప్రకాశ్ తొలి వరల్డ్ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్--2026లో స్పీడ్ పంచింగ్ సీనియర్స్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించి ప్రతిభ చాటారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో సూర్యప్రకాశ్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. విజేతకు తైక్వాండో అంతర్జాతీయ కోచ్, నాగర్‌కర్నూల్ తైక్వాండో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు రాథోడ్ నాయక్ గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.




## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కాచిగూడ, ఆగస్టు 24: హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో కాచిగూడ హ్రాస్‌పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు, ఫిజియోథెరపీ, హోమియోపతి, యోగా, ఉచిత న్యాయ సేవలతో పాటు మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గం, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కంప్యూటర్ కోర్సుల్లో కూడా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని వెల్లడించారు. హిందూ స్మశాన వాటికలో కాలభైరవ ఆలయ నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలు వైద్య సేవలు, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాంనాథ్ ఆశ్రమం బేగంబజార్ సేవారాం మహారాజ్, రాజ్‌కుమార్ విగ్, సత్యనారాయణ, డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు, ఎం. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 19,20 తేదీలలో... ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 24: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 19,20 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయాలో జరుగుతాయని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.అదే విధంగా అక్టోబర్ 28న ఐఎఫ్ డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు దేశవ్యాపిత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని జాతీయ కార్యవర్గం నిర్ణయించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఢిల్లీ జంతర్ మంతర్ నిరసనకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జర్నలిస్టులను సమీకరించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19,20 తేదీలలో బోధ్ గయాలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు గోపాల్ మిశ్రా అధ్యక్షతన బోధ్ గయాలో జరిగే ఈ రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ఆయా రాష్ట్రాల సమస్యలు, జాతీయ స్థాయి జర్నలిస్టుల సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని మామిడి సోమయ్య తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టాలు తదితర అంశాలపై జాతీయ సమావేశాలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, అదేవిధంగా అక్టోబర్ 28న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే నిరసన ప్రదర్శన కు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలిస్తామని అన్నారు.

## 1,570వ రోజు నిరంతర జాతీయ పతాక ఆవిష్కరణ




హైదరాబాద్, ఆగస్టు 24: దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త ఏలుక సురేష్ గౌడ్ సోమవారం వరుసగా 1,570వ రోజు భారత జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన సన్నిహిత మిత్రుడు ఆర్.కె. బాబన్న పాల్గొన్నారు. అలాగే వందే ప్రజా ఎం.కె. శ్రీనివాస్, ఉపేందర్ ప్రసాద్ దూబే, డి.ఎన్. రావు, రాఘవేంద్ర గౌడ్, ములుగు అనిత తదితర ప్రముఖులు, సామాజిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలుక సురేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ పతాకం దేశ గౌరవానికి, ఐక్యతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి రోజూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించే బాధ్యతను గుర్తు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, బాధ్యతాయుత పౌరసత్వాన్ని బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## ఎంపీ వద్దిరాజుకు గ్లోబల్ ఫుట్‌ప్రింట్స్ జ్ఞాపిక అందజేత



హైదరాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ టెన్ టీవీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్ దేవరాయ హాలులో 'గ్లోబల్ ఫుట్‌ప్రింట్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు ఎక్స్‌పోర్ట్ ఛాంపియన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను సోమవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టెన్ టీవీ తరఫున తిరుమల్ అందజేశారు. కార్యక్రమం వివరాలను ఆయన ఎంపీకి వివరించారు.

తెలుగు రాష్ట్రాల నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులను ప్రోత్సహిస్తున్న పారిశ్రామికవేత్తలు, ఎక్స్‌పోర్టర్లను గుర్తించి ప్రోత్సహించేందుకు 'గ్లోబల్ ఫుట్‌ప్రింట్స్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## స్వర్గీయ జోగినిపల్లి శ్రీనివాసరావుకు ఎంపీ వద్దిరాజు నివాళి

### దశదిన కర్మకాండకు హాజరైన పలువురు ప్రముఖులు

హైదరాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): స్వర్గీయ జోగినిపల్లి శ్రీనివాసరావుకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బావమరిది, శోభమ్మ సోదరుడైన జోగినిపల్లి శ్రీనివాసరావు ఈ నెల 13న మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన దశదిన కర్మకాండ సోమవారం కొంపల్లిలోని ఆస్పిషియస్ కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎంపీ కే.ఆర్. సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, శ్రీనివాసరావు మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# ప్రభుత్వ భూమి కబ్జాకు కుట్ర..
# పేదలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

**కాజీపేటలో ప్రభుత్వ భూమి(సీలింగ్ ల్యాండ్) కబ్జాకు నాయకుల యత్నాలు**

**దొంగ పత్రాలతో పేదలను భయపెడుతున్నారు.. 30కోట్లు చేతులు మారాయని ఆరోపణ**

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమ కాంప్లెక్స్ నిర్మాణం అడ్డుకున్నాం.. ఇప్పుడు ఎన్ఓసీ ఎలా ఇచ్చారు?**

**పేదల పక్షాన న్యాయ, ప్రజా పోరాటం చేస్తాం..పోలీసుల అత్యుత్సాహం తగ్గాలి**

**అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తాం: దాస్యం వినయ్ భాస్కర్**



కాజీపేట, ఆగస్టు 24(వాయిస్ టుడే): ప్రభుత్వ భూమిని(సీలింగ్ ల్యాండ్) కబ్జా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, పేదలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. సోమవారం కాజీపేటలోని వైఎస్సార్ నగర్ గుడిసెలను వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించి, అక్కడి గుడిసెవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కడిపికొండ శివారు సర్వే నంబర్లు 69, 70, 71, 72లో ఉన్న భూమి ప్రభుత్వ భూమేనని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. దశాబ్దాలుగా ఇక్కడ నివసిస్తున్న పేదలకు ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలు, ఇంటి నంబర్లు ఉన్నాయని చెప్పారు. 2005లో పేదలు ఇక్కడ గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారని, అప్పటి నుంచి వారి నివాసాలను కాపాడేందుకు తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

దొంగ పత్రాలతో పేదలను భయపెడుతున్నారు

ఇటీవల కొందరు వ్యక్తులు షాపూర్ ఇరానీ కుటుంబ సభ్యులమని చెప్పుకుంటూ ప్రభుత్వ భూమిపై హక్కులు ఉన్నట్లు పేర్కొంటూ దొంగ పత్రాలు సృష్టించి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ భూమిపై వాస్తవ హక్కులు, రెవెన్యూ రికార్డులను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ పెద్ది వెంకటనారాయణ తెలిపినట్లు ఇది ముమ్మాటికి ప్రభుత్వ భూమి అని వినయ్ భాస్కర్ అన్నారు. పేదలను ఇళ్లు ఖాళీ చేయించి ఈ భూమిని స్వాధీనం చేసుకోడానికి 30కోట్ల రూపాయలు చేతులు మారాయని వినయ్ భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు అని, రాత్రివేళల్లో భయభ్రాంతులు సృష్టిస్తున్నారని కాలనీ ప్రజలు వినయ్ భాస్కర్ కు మొరపెట్టుకున్నారు.

### అక్రమ కాంప్లెక్స్‌కు ఎన్ఓసీ ఎలా ఇచ్చారు?

కోర్టులో వివాదం ఉన్న కాంప్లెక్స్‌కు మూడు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ఓసీ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్నామని, ప్రస్తుతం కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్థాయిలో ఎన్ఓసీ ఎలా మంజూరైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, కమిషనర్ అధికారులు స్వయంగా వచ్చి కాంప్లెక్స్ కొలతలను కొలిచి ఎన్ఓసీ ఇచ్చారంటే వారిని వెనక నుంచి ఒత్తిడి చేసింది ఎవరో తెలియాలని మండిపడ్డారు. ప్రభుత్వ పత్రాలలో నివాసగృహాలు అని ఉన్న భూమి ఇప్పుడు కమర్షియల్ ఎలా అయ్యిందని.. దానికి అధికారులు సమాధానం చెప్పాలన్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి వారిని భయభ్రాంతులకు గురిచేసి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. 30--40 ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్న పేదలను తరలించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పేదల గుడిసెలు, చిరువ్యాపారుల దుకాణాల జోలికి ఎవరూ రావద్దని హెచ్చరించారు. గతంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల కోసం గతంలో స్థలం కేటాయించిన సందర్భంలో తమపై కేసులు నమోదయ్యాయని, తాజాగా ఆ కేసులను కోర్టు కొట్టివేసిందని తెలిపారు. రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రైల్వే రిటైర్డ్ ఎంప్లాయీస్‌తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

### పోలీసుల అత్యుత్సాహం తగ్గాలి..సుప్రీంకోర్టు వరకు పోరాటం

పేదలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసినప్పటికీ, చర్యలు తీసుకోకుండా ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని, పోలీసుల అత్యుత్సాహం తగ్గాలని అన్నారు. పేదలపై ఎలాంటి దాడులు, గుడిసెల తొలగింపులు జరిగినా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ నగర్ పేదలు, చిరువ్యాపారులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించడంతో పాటు మానవ హక్కుల కమిషన్, ఎస్సీ--ఎస్టీ కమిషన్‌ను సంప్రదిస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి

ప్రభుత్వ భూమిని ప్రైవేటు ప్రయోజనాలకు ఉపయోగించకుండా ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి వంటి ప్రజోపయోగ నిర్మాణాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేదల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ కవచంలా అండగా నిలుస్తుందని, స్థానిక బీఆర్ఎస్ సైన్యంతో కలిసి పేదలకు అన్యాయం జరిగితే న్యాయపోరాటంతో పాటు ప్రజా పోరాటం కూడా చేస్తామని దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, సోదా కిరణ్ కుమార్, నాయకులు నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ, గబ్బెట శ్రీనివాస్, తండమల్ల వేణు, కోండ్ర శంకర్, దువ్వ కనకరాజు, పాలడుగుల శివకుమార్, బరిగెల వినయ్ కుమార్, మహిమూద్, బెదరకోట రంజిత్, మర్యాల కృష్ణ, మంద శ్రీనివాస్, దశరథం, సయ్యద్ యాకుబ్, రాబర్ట్, బస్వ యాదగిరి, తేలు సారంగపాణి, పాము రాజేష్, మాచర్ల ప్రభాకర్, శంకర్, శేఖర్, పోతుల సాంబయ్య, సునంద్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షుడు సబ్బని హరీష్

**సబ్బని హరీష్‌ని ఘనంగా సత్కరించిన సిరిసిల్ల బీఆర్ఎస్ నాయకులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 24 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడి గా భారీ మెజారిటీ తో విజయం సాధించిన సబ్బని హరీష్ ని బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి పూలమాల, శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సబ్బని హరీష్ ని కలిసి అభినందనలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడి గా ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం.. రాష్ట్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




వేములవాడ ఆగస్ట్ 24 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధి లోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధి లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రుద్రంగి మండల కేంద్రం లోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.వేములవాడ ఏరియా ఆసుపత్రి లో మృతుల కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి వారి మృతదేహాలకు నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించేందుకు అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటించాలని ఆయన సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. అతివేగాన్ని నివారించి సురక్షితం గా ప్రయాణించాలని విప్ విజ్ఞప్తి చేశారు.

## బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు అరికట్టాలి

**MRP కంటే అధికంగా వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 24 (వాయిస్ టుడే): జిల్లాలోని కొన్ని వైన్ షాపులు సిండికేట్ విధానం లో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ ఎమ్మార్పీ కంటే అదనంగా సుమారు రూ.10 వసూలు చేస్తున్నాయని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అనంతరం బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో రూ.30 వరకు కలిపి బీరు, క్వార్టర్ బాటిళ్లను రూ.30 నుంచి రూ.40 వరకు అధిక ధరలకు విక్రయిస్తు న్నారని పేర్కొన్నారు.ఈ మేరకు సమస్య పై చర్యలు తీసుకోవా లని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ కే మద్యం విక్రయించాల్సి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ దారుల నుంచి ఇష్టారాజ్యం గా అధిక ధరలు వసూలు చేస్తున్నా రని ప్రవీణ్ కుమార్ అన్నారు. దీనివల్ల కూలీలు, రోజువారీ కార్మికులు, సామాన్య ప్రజల పై అదనపు ఆర్థిక భారం పడుతోం దని పేర్కొన్నారు. వైన్ షాపులు, బెల్ట్ షాపుల మధ్య జరుగుతున్న ధరల వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే విధానం, వసూలు చేస్తున్న ధరలు, గ్రామాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించాలని కోరారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు హరీష్, మహేష్ బాబు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుట్టు మిషన్లకు గంగపుత్ర మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

**– తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా**



వరంగల్ (వాయిస్ టుడే ) ఆగష్టు 24 : తెలంగాణ రాష్ట ప్రభుత్వం బీసీ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల' పథకాన్ని గంగపుత్ర మహిళలు సద్వినియోగం చేసుకోవలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర పిలుపునిచ్చారు. గంగపుత్ర సమాజానికి చెందిన అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించే ఈ పథకం ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే కుట్టు వృత్తిని చేపట్టి స్వయం ఉపాధి పొందేందుకు మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న మార్గదర్శకాల ప్రకారం 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హత కలిగిన బీసీ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు పనిలో అనుభవం ఉన్న మహిళలకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించే అవకాశం ఉంది.

2026 ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున గంగపుత్ర మహిళలు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని రాజేష్ ఖన్నా గంగపుత్ర సూచించారు. గంగపుత్ర మహిళల ఆర్థిక అభివృద్ధి, కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోని గంగపుత్ర మహిళలకు ఈ సమాచారం చేరేలా సంఘం నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలి

**ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో ఇ.వి శ్రీనివాస్ వన్ టు వన్ సమావేశం**

**SIR-1 ఫీడ్‌బ్యాక్‌తో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చ**

**కార్యకర్తల సమన్వయం, క్షేత్రస్థాయి బలోపేతంపై ప్రత్యేక దృష్టి**



హనుమకొండ, ఆగస్టు 24(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి SIR-1 కోఆర్డినేటర్ ఇ.వి. శ్రీనివాస్ రావు సోమవారం సచిన్ సావంత్ వన్ టు వన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా SIR-1 ఫీడ్‌బ్యాక్‌తో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణం, క్షేత్రస్థాయి పరిస్థితులు, కార్యకర్తల సమన్వయం, పార్టీ కార్యక్రమాల అమలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భువనగిరి శాసనసభ నియోజకవర్గం SIR-1 కోఆర్డినేటర్‌గా క్షేత్రస్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు, ఎదురైన పరిస్థితులు, కార్యకర్తలతో సమన్వయం, ప్రజల నుంచి లభించిన ఫీడ్‌బ్యాక్‌ను ఇ.వి. శ్రీనివాస్ రావు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌కు వివరించారు. ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం కల్పించడం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై సానుకూలంగా అభిప్రాయాలు పంచుకున్నారు. పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతూ, కార్యకర్తల భాగస్వామ్యంతో ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్ కార్యాచరణను కొనసాగించాలని సమావేశంలో చర్చించారు.



## ఎల్లారెడ్డిపేటలో ప్రజావాణిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 24 (వాయిస్ టుడే):ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన మండలస్థాయి ప్రజావాణి ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భం గా వివిధ శాఖల మండల స్థాయి అధికారుల హాజరు ను పరిశీలించి, గత వారం ప్రజావాణి కి వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.చేయూత నూతన పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, పెన్షన్ మంజూరుకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు త్వరితగతిన అందించాలని ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు రెవెన్యూ డివిజన్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగు తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టి కి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కోరారు.ఈ తనిఖీ లో ఎంపీడీఓ సత్తయ్య, డిప్యూటీ తహసీల్దార్ వేణుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

హైదరాబాద్
మంగళవారం 25 ఆగస్టు 2026



## మత సామరస్యం తో మిలాద్ ఉల్ నబి వేడుకలు నిర్వహించాలి: సిరిసిల్ల డీఎస్పీ

సిరిసిల్ల, ఆగస్టు 24 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లో మిలాద్ ఉల్ నబి పండుగ ను ప్రశాంత వాతావరణం లో, మత సామరస్యం తో నిర్వహించు కోవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. సిరిసిల్ల డీఎస్పీ కార్యాలయం లో పట్టణ పరిధి లోని మత పెద్దల తో శాంతి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భం గా డీఎస్పీ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా పండుగ లను స్వేచ్ఛా యుత వాతావరణం లో నిర్వ హించుకోవాలని సూచించారు. ప్రజల్లో సోదర భావం, సమన్వ యం పెంపొందించే లా మత పెద్దలు కృషి చేయాలని కోరారు. మిలాద్ ఉల్ నబి సందర్భం గా శాంతిభద్రతలకు భంగం కలగ కుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అ సాంఘిక శక్తుల పై పోలీసుల పటిష్ట నిఘా కొనసాగుతోందని, గొడవలకు పాల్పడే వారి పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశం లో సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్, మతపెద్దలు పాల్గొన్నారు.



## 43వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్,ఆగస్టు 24(వాయిస్ టుడే): నగర పాలక సంస్థ 43వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు,డ్రైనేజీ సౌకర్యాలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య, కార్పొరేటర్లు తోట అనిల్,ఎపిపి చంద్ర, ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

కరీంనగర్/హైదరాబాద్,ఆగస్టు 24(వాయిస్ టుడే):దళితుల సంక్షేమంపై చర్చ హైదరాబాద్‌లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య,ఉపాధి,గృహ,భూ పంపిణీ,ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన,గురుకులాలు,హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు,విద్యా అవకాశాలు,ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు,సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని,అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్,ఎడ్మ బొజ్జు,కేఆర్ నాగరాజు,కె. మాణిక్ రావు,విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య,ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

**-- నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహారదీక్షలను విరమింపజేసిన ప్రణవ్.**

హుజురాబాద్ ఆగస్టు 24 (వాయిస్ టుడే): ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు పెద్ద పీట వేస్తున్నామని, అర్హులైన ప్రతి జర్నలిస్టును ఆదుకుంటామని వారి ఇళ్ల పట్టాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హామీ ఇచ్చారు. సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహారదీక్ష స్థలిని ప్రణవ్ సందర్శించారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహారదీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఇచ్చిన పట్టాలను మరల న్యాయపరమైన ఇబ్బందులు కలగకుండా చూస్తామని, జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పట్టణ, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల, విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ సమరభేరి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నిరాహార దీక్షకు సంఘీభావంగా నిరసన దీక్ష**

**ఫీజు రియంబర్స్మెంట్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు**

**బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**




కరీంనగర్, ఆగస్టు 24(వాయిస్ టుడే): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆగస్టు 24,25 తేదీల్లో చేపడుతున్న రెండు రోజుల నిరాహార దీక్షకు సంఘీభావంగా కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని మండిపడ్డారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజుల చెల్లింపు కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తుండటంతో సర్టిఫికెట్లు అందక,పరీక్షలకు హాజరుకాక విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని,అది విద్యార్థుల హక్కు అని,ప్రభుత్వం తక్షణమే స్పందించి పేరుకుపోయిన బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి బకాయిలను విడుదల చేయకపోతే,రాబోయే రోజుల్లో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,అడిచెర్ల రాజు,అవదుర్తి శ్రీనివాస్,కార్పొరేటర్ కొమురయ్య నాయకులు పెద్దపల్లి జితేందర్,గుంజేటి శివ,సుధాకర్ పటేల్, వెంకటేష్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు ఫీజు రియంబర్స్మెంట్ వైఖరి పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని తప్పు పట్టారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా తక్షణమే రూ.12 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి,కన్నా కృష్ణ,సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు,జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహరాజు,చేపూరీ సత్యం మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మండల అధ్యక్షులు మడిశెట్టి సంతోష్,కంది రాజిరెడ్డి,చింతం శ్రీనివాస్,తనకు సాయికృష్ణ,పాదం శివరాజ్,కార్పొరేటర్ లు బండ రమణ రెడ్డి,దేశీ శిల్పా పెద్దపల్లి శ్రీలేఖ,తాటి ప్రభావతి,మాసం గణేష్,భూపతి రవీందర్,తోట అనిల్.టీంకు,ఒంటెల సత్యనారాయణ రెడ్డి,మహిళా మోర్చ అధ్యక్షులు గుర్రాల నిర్మల రెడ్డి,ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి,వెంకట్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడి చెర్ల రాజు,రమేష్,దూలం కిరణ్,ఆవుల తిరుపతి,రవి ప్రసాద్ గుర్రం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**లబ్ధిదారులను సన్మానించిన కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్ రూరల్,ఆగస్టు 24 (వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామంలో లబ్ధిదారులు మేగాని రాజు సరిత, కట్ల సతీష్ మానస దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, చీరె-సారె పెట్టి సన్మానించి,వారి ఇందిరమ్మ ఇండ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి గౌరవప్రదమైన జీవనం కల్పిస్తున్నాం. ఇంటి నిర్మాణంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలి అని అధికారులకు,లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులు మేగాని రాజు-సరిత మరియు కట్ల సతీష్-మానస ప్రభుత్వానికి,స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,నాయకులు వార్డ్ మెంబర్ మురళి,రాజా గౌడ్,పెంట శేఖర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.




## 22ఎపై ప్రభుత్వమే చిత్తశుద్ధితో ఉండగా ప్రతిపక్షాల డ్రామాలెందుకు

**స్వయంగా ముఖ్యమంత్రి,రెవెన్యూ మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి పర్యవేక్షిస్తున్నారు**

**22ఎ పరిధిలో ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, ఆగస్టు 24(వాయిస్ టుడే): 22ఎ సమస్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చిన వెంటనే రెవెన్యూ మంత్రితో అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవ్వరు కూడా ఇబ్బందులు పడొద్దని చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుంటే ప్రతి పక్షాలు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వమే కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన విచారణ జరిపి పరిష్కరించమని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వగా కలెక్టర్లు రెవెన్యూ అధికారులు అదే పనిమీద ఉన్నారని దీంట్లో ప్రతిపక్ష పార్టీలు సొచ్చి లబ్ది పొందాలని చూడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. భూదందాలకు కేరాఫ్ అడ్రసే బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు ధరణి పేరుతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసి అనేక భూదందాలకు పాల్పడి భూకబ్జాలలో వాళ్ల నాయకులు జైలుకు వెళ్లి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ డ్రామాలు ఆడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా 22ఎలో ఉన్న వారికి స్పష్టంగా తెలియజేస్తున్నాం మీకెవ్వరి మద్దతు అవసరం లేదు ప్రభుత్వమే మీ పక్షాన నిలబడి ఉంది అధికారులు అదే పనిమీద ఉన్నారు ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్క భాస్కర్,అస్థాపురం రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి,భారీ,బషీర్,మిరాజ్,తోట అంజయ్య,లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి పెద్దిగారి తిరుపతి,బత్తుల రాజ్ కుమార్ పాల్గొన్నారు.




## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

జమ్మికుంట ఆగస్టు 24 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్, హుజురాబాద్ ఆధ్వర్యంలో సోమవారం రోజు పాత మున్సిపల్ కార్యాలయంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి మరియు చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఐ రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట ఆగస్టు 24 (వాయిస్ టుడే): ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు కలిగి ఉండి ముస్లిం కమ్యూనిటీకి చెందిన వ్యక్తి ఇతను గత వారం రోజుల నుండి కోరపల్లిలో తిరుగుతూ ప్లాస్టిక్ ను జమ చేస్తూ ఏమి దొరుకుతే అది తింటూ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఒక పాడుపడిన హోటల్ నందు పడుకునేవాడు. తేదీ 23.08.2026న పాడుబడిన హోటల్ నందు చనిపోయి ఉన్నాడు. మృతుని ఎడమ చేతికి AU అనే అక్షరాల గల టాటూ ఉన్నది మృతుని వివరాలు తెలిసిన వ్యక్తులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌కి సంప్రదించగలరుఅని సిఐరామకృష్ణ గౌడ్ తెలిపారు.



## ఖమ్మంలో జనసేన ఉమ్మడి జిల్లా డిజిటల్ మీడియా సమ్మేళనం

**డిజిటల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి: రామ్ తాళ్లూరి**

ఖమ్మం (వాయిస్ టుడే) : జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిజిటల్ మీడియా సమ్మేళనం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రెస్ట్ ఇన్ హోటల్‌లో నిర్వహించారు. జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాసరావు అధ్యక్షతన, జనసేన నాయకుడు సాయి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సమ్మేళనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కార్యకర్తలతో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు డిజిటల్, సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, విధానాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన జనసేన నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, డిజిటల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూముల నుంచి పట్టా భూములను తొలగించాలి

## మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్,ఆగస్టు 24(వాయిస్ టుడే): రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తూ పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. భూ బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ తదితర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22ఏ సెక్షన్ ఉద్దేశించబడిందన్నారు. అయితే ఆ నిబంధనలను ఆధారంగా చేసుకుని ప్రైవేటు పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.



22ఏ(2) నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో భూములను చేర్చే ప్రక్రియను చట్టబద్ధంగా చేపట్టాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కేవలం తహసీల్దార్, ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలోనే సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో చేర్చడం సాధ్యం కాదని, ప్రభుత్వ స్థాయిలో నిర్దేశిత ప్రక్రియను పాటించాల్సి ఉంటుందని అన్నారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూముల విషయంలో భూ యజమానులకు న్యాయం జరిగేలా సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రైవేటు పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చే విషయంలో చట్టపరమైన ప్రక్రియను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 22ఏ సెక్షన్‌ను రాజకీయ ప్రయోజనాలు, అవినీతికి వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు. పట్టాదారులకు సరైన నోటీసులు ఇవ్వకుండా,నిర్దేశిత ప్రక్రియను పాటించకుండా వేలాది ఎకరాల భూములు,వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని విమర్శించారు. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని ఊర్లకు ఊర్లే నిషేధిత జాబితాలో రేకుర్తి, కొత్తయాస్వాడ,విద్యానగర్, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పట్టా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని గంగుల కమలాకర్ తెలిపారు.రేకుర్తి, విద్యానగర్,కొత్తపల్లి



ప్రాంతాల్లో 22ఏ కారణంగా వేలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఇటీవల వచ్చిన నివేదికలు కూడా పేర్కొంటున్నాయన్నారు.

గ్రామపంచాయతీ,మున్సిపల్ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారు, ఏళ్ల తరబడి భూములను అనుభవిస్తున్న పట్టాదారులు సైతం ఇప్పుడు వాటిని విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య,వైద్యం,వివాహాలు,కుటుంబ అవసరాల కోసం భూములను విక్రయించుకోవాల్సిన సమయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధితులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.భూముల రికార్డుల విషయంలో ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించి స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకవైపు అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ,మరోవైపు ప్రభుత్వ ప్రయోజనాల కోసం సేకరించిన భూముల రికార్డులు సరిచేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.రెవెన్యూ మంత్రి రాజీనామా చేయాలి రాష్ట్రవ్యాప్తంగా 22ఏ సెక్షన్ దుర్వినియోగంపై నైతిక బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.కరీంనగర్ నియోజకవర్గంలోని రేకుర్తి,కొత్తయాస్వాడ, విద్యానగర్,కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో నిషేధిత జాబితాలో చేర్చిన అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే 22ఏ నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని గంగుల కమలాకర్ హెచ్చరించారు.అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి 'చలో సెక్రటేరియట్' కార్యక్రమానికి పిలుపునిస్తామని స్పష్టం చేశారు. భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారి తరపున పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,భూ బాధితులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## అర్హులైన వారందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 24: అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ తెలియజేశారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు పేద ప్రజలకుజ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక ఇబ్బందులు పడ్డారని, ముధోల్ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం రెండో విడతలో మరో 2500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గ్రామాల్లో రేకుల షెడ్లు,గుడిసెలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రస్తుతం వారికి ఇండ్లు మంజూరు అవుతాయని చెప్పారు. ఎల్ టూ లిస్టులో ఉన్నవారిని ఎల్ వన్ లోకి మార్చుకోవచ్చుని పంచాయతీ కార్యదర్శికి తమ వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రతి పేద వాడు ఇల్లు నిర్మించుకునేలా తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజులవుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల కోసం పోరాడిన మంచి కమ్యూనిస్టు సారంపల్లి మల్లారెడ్డి.. బి వెంకట్ సంతాపం



భద్రాచలం, ఆగస్టు 24 : సి పి ఎం సీనియర్ నాయకులు, ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, వ్యవసాయ రంగంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, సారంపల్లి మల్లారెడ్డి మృతి పట్ల వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. బి . వెంకట్ ప్రగాఢ సంతాపం తెలిపారు. మల్లారెడ్డి మరణం రైతాంగ, వ్యవసాయ కార్మిక, గ్రామీణ శ్రామిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటనీ ఆయన అన్నారు. వ్యవసాయ రంగంపై శాస్త్రీయ అవగాహనతో పాటు, గ్రామీణ ప్రజల జీవితాలతో మమేకమై పనిచేసిన మంచి కమ్యూనిస్టు గా మల్లారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, గ్రామీణ శ్రమజీవుల సమస్యలను కేవలం అధ్యయనం చేయడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఆయన జీవితాంతం కృషి చేసినట్లు తెలిపారు.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో రైతు సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో, రైతాంగ సమస్యలను ప్రజా ఉద్యమాల కేంద్రంగా తీసుకురావడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారని వెంకట్ అన్నారు. రైతు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాకుండా, వ్యవసాయ రంగంపై అధ్యయనం చేసి, ఆ అనుభవాలను రచనల రూపంలో ప్రజా ఉద్యమానికి అందించిన మేధావి మల్లారెడ్డి అని వెంకట్ తన సంతాప సందేశం లో పేర్కొన్నారు. , ప్రజా ఉద్యమాల బలోపేతానికి ఆయన విశేషంగా కృషినట్లు తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ ప్రాధమిక సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 24 : తెలంగాణ శాసనసభ ఆవరణలో గౌరవ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,శాసన మండలి వైస్ చైర్మన్ బండ్ల ప్రకాశ్ ,ఎస్సీ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ ప్రాధమిక సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు గౌ. వెడ్మ బొజ్జు పటేల్ . ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యల పై జిల్లాల వారిగా కమిటీ తిరిగి అభిప్రాయ సేకరణ చేయాలని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు అవుతున్న తీరు మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని,ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నివేదిక,బ్యాంకు రుణాల మంజూరు, మరియు వార్షిక బడ్జెట్ తదితర అంశాల పైన అధ్యయనం చేయాలని చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు ఎమ్మెల్యేలు నాగరాజు,కవ్వంపల్లి సత్యనారాయణ,విజయుడు,ఎంఎల్సీలు బసవరాజు సరయ్య,శ్రీ మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 24: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు భాషా ఫోరం జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో పద్య పఠన పోటీలు

పద్య పఠన పోటీ లకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని విద్యార్థులు

ధర్మపురి, ఆగస్టు 24 (వాయిస్ టుడే) : జగిత్యాల జిల్లా భాషోపాధ్యాయులు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ భాషా దినోత్సవ శుభ సందర్భంగా.. తెలుగు భాషకు ఆయుపట్టు పద్యమే అని, తెలుగు భాషా సొగసుకు శిఖరాగ్రమైన ప్రక్రియనే పద్య సాహిత్యమే అని, విద్యార్థిని విద్యార్థులకు పద్యం పైన మక్కువ పెంచడానికి, పద్యం విశిష్టతను, రసానుభూతిని తెలియజేయుటకై తెలుగు భాషా ఫోరం జగిత్యాల జిల్లా శాఖ వారు పద్య పఠన పోటీలను నిర్వహించనున్నారు. 6వ, 7వ తరగతులు జూనియర్స్ విభాగం అని, 8వ, 9వ,10వ తరగతుల వారు సీనియర్స్ విభాగాలలో సెప్టెంబర్ 2వ తేది బుధవారం రోజు మండల స్థాయి పోటీ లతో పాటు, సెప్టెంబర్ 8వ తేది మంగళవారం రోజు జగిత్యాల జిల్లా స్థాయిలో పద్య పఠన పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్టు తెలుగు భాషా ఫోరం అధ్యక్షుడు శేషగిరి, ప్రధాన కార్యదర్శి గంగాధర్ లతో పాటు, కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి పద్య పోటీ లను గురించి మీడియాకు సోమవారం రోజు మధ్యాహ్నం వేళలో వారు మీడియాకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, తెలుగు భాషా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మసాగర్ చెరువు ఆక్రమణలపై స్పందించిన కలెక్టర్

రెండు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని
ఇరిగేషన్ ఈ ఈకి ఆదేశం సయ్యద్ హైదర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 24: నిర్మల్ పట్టణంలోని చారిత్రాత్మక ధర్మసాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ ఆక్రమణలు, చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్‌పై ఇరిగేషన్ అధికారులు సమర్పించిన తప్పుడు నివేదికపై ఆమ్ ఆద్మీ పార్టీ అందించిన అప్పీల్‌పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై రెండు వారాల్లో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను పంపాలని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ గారిని కలెక్టర్ గారు ఆదేశించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ వెల్లడించారు. ఈరోజు జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమంలో కలెక్టర్ కి నేరుగా అప్పీల్ సమర్పించిన అనంతరం సయ్యద్ హైదర్ విలేకరులతో మాట్లాడారు.

**ప్రధాన ముఖ్యాంశాలు:** తప్పుడు నివేదికపై అభ్యంతరం: గతంలో ప్రజావాణి ద్వారా ఇచ్చిన ఫిర్యాదుకు ఇరిగేషన్ అధికారులు నిర్దిష్ట సమాధానం ఇవ్వకుండా 17 చెరువుల జాబితా పంపి పక్కదారి పట్టించారని కలెక్టర్ తీసుకెళ్లడం జరిగింది. కలెక్టర్ సానుకూల స్పందన: అప్పీల్‌ను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రెండు వారాల వ్యవధిలో ధర్మసాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ ఆక్రమణలు, వాకింగ్ ట్రాక్ నిర్మాణంపై పూర్తి నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. **డిమాండ్:** రాబోయే రెండు వారాల్లో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా ఎఫ్ టి ఎల్ సర్వే నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ వాకింగ్ ట్రాక్‌ను తొలగించాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు నిర్ణీత గడువులోగా నివేదిక ఇవ్వకపోతే లేదా నిర్లక్ష్యం వహిస్తే ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## శ్రావణ సోమవారం సందర్భంగా శివాలయాల్లో ఎమ్మెల్యే పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 24: శ్రావణ సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పలు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. భైంసా మండలంలోని సుంక్లి గ్రామ నాగదేవత ఆలయంలో పూజలు చేశారు. అదేవిధంగా సూర్యాపూర్ గ్రామ స్వాగత తోరణాన్ని ప్రారంభించి, శివాలయంలో పూజలు చేశారు. అనంతరం ఓలా గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలుచేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరున్ని కోరుకున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 24: నిర్మల్ జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఒక వ్యాపారి పన్ను తగ్గించేందుకు గాను 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డారు. ఆరోపణలు సదర్ వ్యాపారి పన్ను తగ్గించేందుకు గాను గోదావరి సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణ లంచం డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారి ఫిర్యాదు లంచం ఇవ్వడానికి ఇష్టపడని వ్యాపారి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. దాడులు పక్కా ప్రణాళికతో జరిపిన ఏసీబీ అధికారులు బాధితుల నుండి రూపాయలు 50,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో గోదావరి సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణను రెడ్ హ్యాండ్ గా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాయిస్

హైదరాబాద్
మంగళవారం 25 ఆగస్టు 2026



## విద్యార్థి జీవితం ఒక మధురమైన జ్ఞాపకం

**– ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాస్ రెడ్డి**

హుజూర్ నగర్ , ఆగస్టు 24, (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థి జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మధుర మైన జ్ఞాపకం అని ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని పద్మశాలి భవన్ లో ప్రియదర్శిని జూని యర్ కళాశాలలో 2006-2008 బ్యాచ్ విద్యార్థుల పూర్వ సమ్మే ళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో కళాశాలలో చదివే సందర్భంలో ఒక లక్ష్యం తో చదివితే మంచి స్థానానికి ఎదగ వచ్చని తెలిపారు. 20 సంవత్స రాల క్రితం కళాశాలలో చదివి వివిధ స్థాయిలో స్థిరపడిన విద్యార్థులందరికీ అభినంద న లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి కళాశాల ప్రిన్సిపాల్ పాఠాలు బోధించిన అధ్యాపకులను పూల బొకేలు శాలువాలతో సత్కరించి వారి తో ఆడుతూ పాడుతూ పాత జ్ఞాప కాలను నెమరవేసుకొని సరదాగా గడిపారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు ఎస్ ఎం రఫీ, జక్కుల లక్ష్మణరావు, జక్కుల నాగేశ్వర రావు, మల్లా రెడ్డి, పుట్టపాక నరసింహారావు మట్టపల్లి రవీందర్, పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ రెడ్డి, వీరేష్,స్వాతి, కృష్ణ కుమారి అనూష సుమ లత సునీల్, సతీష్, వంశీ, నరేందర్,సునీల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపుణున్ని కోల్పోయింది

**– సారంపల్లి మల్లారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు**

**– తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు: పల్లె వెంకట్ రెడ్డి**

హుజూర్ నగర్: ఆగస్టు, 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉమ్మడి రాష్ట్ర రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపున్ని కోల్పోయిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు.సోమవారం సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, ఏఐకేఎస్ అఖిలభారత నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి చెందారని,వారి మరణం పార్టీకి,రైతాంగానికి తీరని లోటన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో,దేశంలో రైతాంగ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆరుదశాబ్దాలకు పైగ అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సాగునీరు వ్యవసాయకరంగానే కావాల్సిన రైతాంగానికి,రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సూచనలు సలహాలు ఇచ్చిన మేధావి అన్నారు.ఎన్నో పుస్తకాలు రాసిన ఘనత ఆయనదన్నారు.వారి ఆశయ సాధన కోసం పార్టీ,రైతు సంఘం నాయకులు కంకణ బద్దలు కావాలన్నారు.ఈకార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పాశం వీరబాబు,రేపాకుల మురళి, సంఘ మండల కార్యదర్శి పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,ప్రజాసంఘాల నాయకులు తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరరావు,చిన్నశీ వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ,చింతకాయల మల్లయ్య,గణపవరపు శ్రీను,లక్ష్మీ నరసమ్మ,చందాల భిక్షం,నెట్టే వెంకటేశ్వర్లు,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి సన్న రకాల నమోదు, డిజిటల్ క్రాప్ సర్వే: ఏవో సరిత




ముదిగొండ ఆగస్ట్ 24 (వాయిస్ టుడే) : ముదిగొండ మండలంలోని రైతు సోదరులందరూ సెప్టెంబర్ 10వ తేదీ లోపు వరి సన్న రకాల వివరాలను ఆన్‌లైన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు (7 రకాలు) సంబంధిత డీలర్ల వద్దే ఆన్‌లైన్ చేయించుకోవాలని, బయట కొనుగోలు చేసిన రైతులు ఏఈవో (రాజూ)ల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికి రైతులు తమ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, విత్తనాల బిల్లు మరియు బాండ్ పేపర్‌ను వెంట తీసుకురావాల్సి ఉంటుంది. అలాగే మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ ప్రారంభమైంది. వానాకాలం పంటలు వేసిన రైతులు తమ వివరాలను వాలంటీర్లకు తెలియజేసి నమోదు చేయించుకోవాలి. ఈ ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. పంట సాగు వివరాలను భవిష్యత్తులో ధాన్యం సేకరణ ప్రక్రియతో అనుసంధానం చేయనున్నారు కాబట్టి, రైతులు తమ పంట వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవడం ఎంతో ముఖ్యం. కావున రైతులు అందుబాటులో ఉండి డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా తమ వివరాలను వాలంటీర్ల వద్ద నమోదు చేసుకుని సరిచూసుకోవాలని ఏవో సరిత కోరారు.

## నేడు ఏన్కూర్ చేరుకోనున్న జర్నలిస్టుల పాదయాత్ర

**ఇండ్ల స్థలాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**





వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు వారి ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మూడో రోజైన మంగళవారం ఏన్కూర్ మండల కేంద్రానికి చేరుకోనుంది. అనంతరం ఎంపీడీవో, ఎమ్మార్వోలను కలిసి తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించనున్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, హక్కుల సాధనకు చర్యలు చేపట్టేలా పాదయాత్ర ద్వారా తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు నాయకులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని జర్నలిస్టులు, విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**

నర్సాపూర్ : మెదక్ జిల్లా కాంగ్రెస్ రాజకీయ వివరాల కమిటీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధిని గ్రామస్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త తీసుకువెళ్లాలని వారు సూచించారు ఇందిరమ్మ ఇల్లు రైతుబంధు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఎబినేజర్ విద్యార్థులు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ఎబినేజర్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు.గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన జాతీయ అబాకస్ పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభతో మెరిశారు. 9వ తరగతి విద్యార్థి నాగ చైతన్య, 4వ తరగతి విద్యార్థిని శ్రీనిత్య, 6వ తరగతి విద్యార్థిని అనన్య, 2వ తరగతి విద్యార్థి పందిరి హానిషిత్ లు ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు.అదేవిధంగా జాతీయ స్పెల్ బీ పోటీలలో 6వ తరగతి విద్యార్థిని అనన్య రన్నరప్ గా, 4వ తరగతి విద్యార్థి విశ్వతేజ్ విజేతగా నిలిచి పాఠశాలకు పేరు తెచ్చారు.ఈ ఏడాది నిర్వహించిన స్పెల్ బీ నేషనల్ లెవల్ కాంపిటీషన్ కు ఎంపికై జాతీయ స్థాయిలో లి"బెస్ట్ పెర్ఫార్మర్"లి అవార్డును దక్కించుకోవడం తమకు ఎంతో గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ ఇస్సాక్ అబ్రహం, ప్రిన్సిపాల్ సుసీ ఇస్సాక్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల ఆదిరెడ్డి, లు హాజరై విద్యార్థులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఇసాక్ అబ్రహం ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మేదర కులస్తులకు ఆసరా పింఛన్ వర్తింప చేయాలి



రాయికల్( వాయిస్ టుడే,): తరతరాలుగా వెదురు వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మేదర (మహేంద్ర) కులం నేడు అస్తిత్వ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని,ప్లాస్టిక్ దెబ్బకు వృత్తి కుదేలవ్వడంతో పూట గడవడమే భారంగా మారిందని, ప్రభుత్వం ఆసరా పింఛన్ వర్తింపజేసి ఆదుకోవాలని రాయికల్ మండల మహేంద్ర సంఘం అధ్యక్షులు సిలివేరి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి,ఎంపీడీవో బింగి చిరంజీవికి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము బీసీ-ఏ కేటగిరీలో అత్యంత వెనుకబడిన వారమని,మా తాత ముత్తాతల కాలం నుండి వెదురుతో బుట్టలు, గంపలు, చాటలు, తడకలు, పండుగలకు కావాల్సిన అలంకరణ సామాగ్రి తయారు చేస్తూ, వాటిని నెత్తిన పెట్టుకొని గ్రామ గ్రామాన తిరుగుతూ అమ్ముకుంటూ జీవిస్తున్నామని అన్నారు. ఇది కేవలం వృత్తి కాదు, పర్యావరణాన్ని కాపాడే చేతి వృత్తి అని,కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, మార్కెట్లోకి ప్లాస్టిక్, స్టీల్, ఫైబర్ వస్తువులు వచ్చాక మా చేతితో చేసిన వస్తువులను ఎవరూ కొనడం లేదని, నేడు రోజుకు రూ.100-150 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పైగా అటవీ చట్టాలు కఠినతరం కావడంతో వెదురు కోసం 15-20 కిలోమీటర్లు అడవిలోకి కాలినడకన వెళ్లాలని,అటవీ అధికారుల భయం ఒకవైపు, వయసు పైబడిన వృద్ధులు ఆ బరువును మోసుకురావడం మరోవైపు నరకంగా మారిందని వాపోయారు.మాలో 45 ఏళ్లు దాటిన వారెవరూ కష్టం చేసే స్థితిలో లేరని,వికలాంగులు, ఒంటరి మహిళల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని, పిల్లల చదువులు,ఆస్పత్రి ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోందని,రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నలకు, చేనేత సోదరులకు 50 ఏళ్లకే రూ.2016 ఆసరా పింఛన్ ఇచ్చి ఆదుకుంటోందని, అదే తరహాలో కనుమరుగవుతున్న మా మేదర కుల వృత్తిని కూడా గుర్తించి, మాకు కూడా ఆసరా పింఛన్ వర్తింపజేయాలి" అని ఆయన కోరారు.తమ వినతిని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శనిగరపు రాజనర్సయ్య, ప్రమోద్, రంజిత్, చింత రాజేశం, నర్సయ్య, సిలివేరి ప్రశాంత్, శ్రీనివాస్,పిల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొగ శ్రావణీ జన్మదిన వేడుకలు



రాయికల్(వాయిస్ టుడే,): బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షులు,కౌన్సిలర్లు,నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో శ్రావణి నీ సత్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో బిజెపి పార్టీ బలోపేతంకు అహర్నిశలు కృషి చేస్తున్న శ్రావణి,రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ పురె శ్రీధర్,నాయకులు వేముల రాము,తోపారపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ



రాయికల్(వాయిస్ టుడే): తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 15,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిజెపి చేపట్టిన నిరాహార దీక్షలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏళ్ల నుండి దాదాపు 40 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు రాక,ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## బీర లింగేశ్వర కాంపౌండ్ వాల్ ప్రారంభం

మక్తల్ ఆగస్టు 24 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం సంగం బండ గ్రామంలో బీరలింగేశ్వర కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 8 లక్షల రూపాయలు బి కేర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టి కాంపౌండ్ వాల్ పనులు పూర్తిచేసిన అనంతరము సోమవారము ఆయన కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమము నూలి పూర్ణిమ సందర్భంగా కాంపౌండ్ వాల్ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, గ్రామ సర్పంచ్ సుమిత్రమ్మ, మాజీ సర్పంచ్ బాల్రెడ్డి, మాజీ పీఎస్సీ ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బాలచందర్ రెడ్డి, సత్య రెడ్డి, మిషన్ల బలరాం రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎల్ల లింగ రెడ్డి, ఉపసర్పంచ్ సురేష్ , రవీందర్ రెడ్డి , నాగప్ప శంకరప్ప,మల్లప్ప, తిమ్మప్ప, ఊసు సిద్ధా, పూజారి శివలింగం, ఉజ్జల్లి శివ, రాజు పూజారి, బుడ్డా అంజప్ప, బాటిల్ లింగప్ప, బాదల్ సంతోష్, నందికొండ వెంకటప్ప, తమన్న శివప్ప, తమను ఆనంద్, తమను పూజలు మల్లప్ప , ముక్తి చంద్రప్ప, ముక్కిడి వెంకటేష్, బుగ్గప్ప బడాల్, తమన్నా సన్నప్ప, బడల్ కామప్ప, గజలప్ప, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే ఝరాసంగం, ఆగస్టు 24: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం మండల కేంద్రంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని శ్రావణమాసం పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారికి అభిషేకం సహా ప్రత్యేక పూజా..అనంతరం ఆలయ ఈవో శివరుద్రప్ప ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**